https://epaper.manasamajam.com Contact No. 9989788438, 9505285656

# మన సమాజం

తెలుగు డిజిటల్ దిన పత్రిక

Truth towards the Society

చైర్మెన్ : పార్వతి సురేష్ కుమార్ ఎడిటర్ : పార్వతి రాజేష్ కుమార్

సంపుటి : 02 సంచిక : 36 శనివారం 30-05-2026 పేజీలు : 4

రిపోర్టర్స్ కావలెను

మన సమాజం Truth towards the Society

మన సమాజం తెలుగు డిజిటల్ దినపత్రికలో

నిఖార్సైన జర్నలిస్టుగా నిలబడాలనుకుంటున్నారా?

అన్ని తరహా వార్తలు, కథనాలు ఎలాంటి ఆంక్షలు లేకుండా రాయాలని కోరుకుంటున్నారా?

తెలంగాణ వ్యాప్తంగా అన్ని జిల్లాలు, మండలాలల్లో పనిచేసేందుకు విలేఖరులు కావలెను...

మీ కలాలకు పదును పెట్టండి.

సంప్రదించవలసిన నెంబర్లు

9989788438, 9505485656.

# జమీందార్ల లెక్క

## కొందరు ఎమ్మెల్యేల తీరుపై సీఎం రేవంత్ అసంతృప్తి

- పార్టీని, ప్రభుత్వాన్ని వదిలి సొంత ప్రచారంతో సరి.. చేద్దామనుకున్న కార్యకర్తలనూ చేయనివ్వడం లేదు
- పీఏసీ సమావేశంలో సీఎం రేవంత్‌రెడ్డి చురకలు.. పార్టీ నేతలంతా ఎస్ఐఆర్‌కు సిద్ధంగా ఉండాలి
- మంత్రులూ డ్యూటీలు వేసుకుని పనిచేయాలి..
- కాంగ్రెస్ నేతలకు సీఎం రేవంత్‌రెడ్డి స్పష్టీకరణ




**హైదరాబాద్, మే 29**

కొంత మంది ఎమ్మెల్యేలు తమ నియోజకవర్గాలకు జమీందార్లు లెక్క వ్యవహరిస్తున్నారని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రతిపక్షంలో ఉన్నప్పుడు పార్టీ కార్యకర్తలు సోషల్ మీడియాలో వారియర్ల లెక్క పని చేశారని గుర్తు చేశారు. ఇప్పుడా కార్యకర్తలను ఎమ్మెల్యేలు కొందరు తమ వ్యక్తిగత ప్రచారానికే పరిమితం చేస్తున్నారని తప్పుబట్టారు. ఎమ్మెల్యే కూర్చుంటే, నిలబడితే, టెంకాయ కొడితే ఫొటోలు తీసి సోషల్ మీడియాలో ప్రచారం చేయడానికే కార్యకర్తలను పరిమితం చేస్తున్నారని చెప్పారు. వారిని ప్రభుత్వ, పార్టీ కార్యక్రమాలను ప్రచారం చేయనివ్వడం లేదని కుండబద్దలు కొట్టారు. రాహుల్‌గాంధీ, టీపీసీసీ చీఫ్, సీఎం ఇచ్చిన సందేశాలను సోషల్ మీడియాలో ప్రచారం చేస్తున్న కార్యకర్తలను ఆ ఎమ్మెల్యేలు పట్టించుకోవట్లేదని, ఆయా ఎమ్మెల్యేల వ్యక్తిగత కార్యక్రమాలను ప్రచారం చేస్తున్న వారికే ప్రాధాన్యం ఇస్తున్నట్లుగా తనకు సమాచారం ఉందని తెలిపారు. సహజంగా ఎమ్మెల్యేలతోనే కార్యకర్తలకు పనులు ఉంటాయి కాబట్టి.. ప్రభుత్వ, పార్టీ కార్యక్రమాలను సోషల్ మీడియాలో ప్రచారం చేయడానికి వారు ఆసక్తి చూపట్లేదన్నారు. ఆయా ఎమ్మెల్యేలు ఈ తీరు మార్చుకోవాలని, ప్రభుత్వ, పార్టీ కార్యక్రమాలకు సోషల్ మీడియాలో కార్యకర్తలతో విస్తృతంగా ప్రచారం చేయించాలని స్పష్టం చేశారు. ఎమ్మెల్యేలకు సోషల్ మీడియాను ఎలా వినియోగించుకోవాలో శిక్షణ ఇవ్వాల్సిన అవసరం ఉందన్నారు. గాంధీభవన్‌లో శుక్రవారం జరిగిన టీపీసీసీ రాజకీయ వ్యవహారాలు(పీఏసీ), సలహా కమిటీల ఉమ్మడి సమావేశంలో పార్టీ సోషల్ మీడియా ఎన్నికల ముందు పని చేసినట్లుగా అధికారంలోకి వచ్చాక పనిచేయట్లేదంటూ పలువురు సభ్యులు ఫిర్యాదు చేయగా ముఖ్యమంత్రి స్పందిస్తూ ఎమ్మెల్యేలకు చురకలు అంటించారు. ఎన్నికల కమిషన్ జూన్ నెలలో తెలంగాణలో ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ(ఎస్ఐఆర్) కార్యక్రమం చేపట్టనున్న నేపథ్యంలో తీసుకోవాల్సిన కార్యాచరణపైన చర్చించేందుకు జరిగిన ఈ సమావేశంలో సీఎం రేవంత్‌రెడ్డితో పాటుగా పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌ఛార్జి మీనాక్షీ నటరాజన్, టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్, మంత్రులు, రెండు కమిటీల సభ్యులు పాల్గొన్నారు.

# కొనుగోళ్లలో మాదే రికార్డు

**ఇప్పటికే 60 లక్షల టన్నులు కొనుగోలు చేశాం**

**పౌరసరఫరాలశాఖ మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి**

**ఎమ్మెస్పీ ప్రకటించి వదిలేస్తే.. పంటనంతా ఎవరు కొనాలి?: తుమ్మల**



**హైదరాబాద్, మే 29**

ప్రస్తుత సీజన్‌లో దేశంలో అత్యధిక మొత్తంలో ధాన్యం కొనుగోలు చేసింది తెలంగాణ ప్రభుత్వమేనని పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి తెలిపారు. తెలంగాణలో 60 లక్షల టన్నుల ధాన్యం కొనుగోలుచేస్తే... ఏపీలో 24 లక్షలు, తమిళనాడులో 12 లక్షలు, మహారాష్ట్రలో 3 లక్షలు, కేరళలో 2 లక్షల టన్నులు మాత్రమే సేకరించారని చెప్పారు. కేంద్రం అనుమతిచ్చిన దానికి మించి రూ.16,479 కోట్ల విలువైన ధాన్యం కొనుగోలు చేసినట్లు వెల్లడించారు.

మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొన్నం ప్రభాకర్, అజారుద్దీన్, రాష్ట్ర ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య, ఖమ్మం ఎంపీ రఘురాంరెడ్డిలతో కలిసి సచివాలయంలో మంత్రి ఉత్తమ్ శుక్రవారం మీడియా సమావేశంలో మాట్లాడారు. ధాన్యం, బియ్యం సేకరణ కోటా కేటాయింపుల విషయంలో కేంద్ర ప్రభుత్వం తెలంగాణపై వివక్ష చూపిస్తోందని ఆరోపించారు. ఒకవైపు రాష్ట్రంలో వరి ఉత్పత్తి పెరుగుతుంటే.. కేంద్రం ఎఫ్‌సీఐ సేకరణ టార్గెట్‌ను ఏటా తగ్గిస్తోందని విమర్శించారు. బీజేపీ నేతలు కల్లాల చుట్టూ తిరిగేబదులు, ఢిల్లీకి వెళ్లి అదనపు కోటా తీసుకురావాలని సూచించారు. ధాన్యం సేకరణపై ప్రతిపక్ష పార్టీలు దుష్ప్రచారం చేస్తున్నాయని మండిపడ్డారు. 8,575 సెంటర్లలో కొనుగోళ్లు రికార్డు స్థాయిలో జరుగుతున్నాయని, చివరి ధాన్యం గింజను కొనుగోలుచేసేదాకా సెంటర్లను తెరిచే ఉంచుతామని తెలిపారు. రాష్ట్రంలో యాసంగిలో 141 లక్షల టన్నుల ధాన్యం ఉత్పత్తి అయితే, 75 లక్షల టన్నులు కొనుగోలు కేంద్రాలకు వస్తుందని అంచనా వేసినట్లు మంత్రి ఉత్తమ్ వెల్లడించారు. కేంద్రం కేవలం 52 లక్షల టన్నులకే అనుమతి ఇచ్చిందని, రాష్ట్ర ప్రభుత్వం అదనంగా 24 లక్షల టన్నులు కొనుగోలు చేస్తోందని వివరించారు. 13,000 వాహనాల్లో ధాన్యం మిల్లులకు తరలిస్తున్నారని, 2 లక్షల మంది సిబ్బంది అందుకోసం పనిచేస్తున్నారని వివరించారు. 2,008 రైస్‌మిల్లులు, 20.86 కోట్ల గోనె సంచులను అందుబాటులో ఉంచినట్లు తెలిపారు.

# హోర్ముజ్ దిగ్బంధనాన్ని ఎత్తేస్తున్నాం

**ఇరాన్‌తో ఒప్పందం దాదాపు ఖరారైంది: ట్రంప్ ప్రకటన**



**వాషింగ్టన్, మే 29:**

హోర్ముజ్ జలసంధి ప్రాంతంలో ఇరాన్ నౌకాశ్రయాలపై తాము కొనసాగిస్తున్న దిబ్బంధనాన్ని త్వరలోనే ఎత్తివేయబోతున్నామని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రకటించారు. ఆ ప్రాంతంలో మోహరించిన తమ యుద్ధ నౌకలను ఉపసంహరిస్తామని శుక్రవారం తెలిపారు. ఇరాన్‌తో ఒప్పందం కొలిక్కి వచ్చిందని, త్వరలో అది అమల్లోకి వచ్చే అవకాశం ఉందని పేర్కొన్నారు. ట్రూత్ సోషల్‌లో ట్రంప్ శుక్రవారం సుదీర్ఘ పోస్టు పెట్టారు. 11 నెలల క్రితం ఇరాన్ అణు కేంద్రాలపై తమ బీ2 బాంబర్లతో దాడి చేసినప్పుడు శుద్ధిచేసిన యురేనియం అందులో నే ఉండిపోయిందని.. దానిని వెలికి తీసే సాంకేతికత ప్రపంచంలో అమెరికాకు, చైనాకు మాత్రమే ఉందని పేర్కొన్నారు. ట్రంప్ ప్రకటనపై ఇరాన్ వెంటనే స్పందించింది. తమ షరతులకు లోబడి మాత్రమే హోర్ముజ్ జలసంధి తెరుచుకుంటుందని స్పష్టంచేసింది. ట్రంప్ ప్రకటన సగం నిజాలు, సగం అబద్ధాలతో కూడి ఉందని విమర్శించింది. కాగా, ట్రంప్ ప్రభుత్వంలో తన పరపతిని పెంచుకొనేందుకు పాకిస్థాన్ ఓ ప్రైవేటు లాబీయింగ్ సంస్థతో 1.2 మిలియన్ డాలర్లకు ఒప్పందం కుదుర్చుకున్నట్లు తెలిసింది. వాషింగ్టన్‌కు చెందిన ఇర్విన్ గ్రేవ్స్ స్ట్రాటజీ గ్రూప్‌తో నెలకు 50 వేల డాలర్ల ఫీజు చెల్లించేలా రెండేళ్ల కాలానికి అమెరికాలోని పాక్ రాయబార కార్యాలయం ఒప్పందం చేసుకున్నట్లు సమాచారం. ఈ ఒప్పందం ఈ నెల 1వ తేదీ నుంచే అమల్లోకి వచ్చిందని తెలిసింది.

# ఏపీలో గ్రీన్ ఎనర్జీ కారిడార్

**గ్రిడ్‌తో 18 గిగావాట్ల అనుసంధానం కోసం**


**రూ.22 వేల కోట్లతో ప్రతిపాదనలు**

**ఆ కారిడార్‌తో విద్యుత్ నెట్‌వర్క్ బలోపేతం**

**2,261 కిలోమీటర్ల మేర కొత్త లైన్లు**

**విద్యుత్ శాఖ సమీక్షలో అధికారుల నివేదన**

**సూర్యఘర్‌లో ఫస్ట్ రావాలని సీఎం నిర్దేశం**



**అమరావతి, మే 29**

రాష్ట్రంలో గ్రీన్ ఎనర్జీ కారిడార్ ఏర్పాటు చేసి, ఆ మేరకు విద్యుత్తు నెట్‌వర్క్‌ను మరింత బలోపేతం చేసే దిశగా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటోంది. 18 గిగావాట్ల గ్రీన్ ఎనర్జీని ప్రధాన గ్రిడ్‌కు అనుసంధానించేందుకు గ్రీన్ ఎనర్జీ కారిడార్-3లో భాగంగా సుమారు రూ.22 వేల కోట్లతో ప్రతిపాదనలు సిద్ధం చేసింది. సచివాలయంలో శుక్రవారం ముఖ్యమంత్రి చంద్రబాబు అధ్యక్షతన విద్యుత్‌శాఖ సమీక్ష సమావేశం జరిగింది. ఈ సమావేశంలో గ్రీన్ ఎనర్జీ కారిడార్ అంశం సహా విద్యుత్ సరఫరా పరిస్థితి, వచ్చే 6 నెలల ప్రణాళిక, పీఎం సూర్యఘర్, పీఎం కుసుమ్, పీఎం ఈడ్రైవ్ పథకాల పురోగతి, ఏపీఐఈసీ పాలసీ కింద ఆమోదించిన వివిధ ప్రాజెక్టుల పరిస్థితి తదితర అంశాలపై చర్చించారు. గ్రీన్ ఎనర్జీ కారిడార్ ఫేజ్-3 కింద సోలార్ ద్వారా ఉత్పత్తి అయ్యే 11 గిగావాట్ల విద్యుత్తును, అలాగే పంప్డ్ స్టోరేజీ ప్రాజెక్టుల ద్వారా ఉత్పత్తి అయ్యే సుమారు 7 గిగావాట్ల విద్యుత్తును ప్రధాన గ్రిడ్‌కు అనుసంధానించేలా చర్యలు తీసుకుంటున్నట్లు అధికారులు సీఎంకి వివరించారు. ఈ మేరకు 2,261 కిలోమీటర్ల మేర కొత్త ట్రాన్స్‌మిషన్ లైన్లు వేయనున్నట్లు వెల్లడించారు. ఈ కారిడార్లో భాగంగా 9,500 మెగావాట్ల సామర్థ్యంతో 5 భారీ పూలింగ్ స్టేషన్లను నిర్మించేలా ప్రణాళికలు సిద్ధం చేసినట్లు అధికారులు చెప్పారు. ముదిగుబ్బ, తలుపుల, రామాయపట్నం, పోరుమామిళ్ల, కొప్పాక ప్రాంతాల్లో పూలింగ్ స్టేషన్లను నిర్మించనున్నట్లు చెప్పారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ.. పీఎం సూర్యఘర్ పథకం అమల్లో ఏపీ నాలుగో స్థానంలో ఉందని, అగ్రస్థానంలో ఉండేలా అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు. గ్రీన్ ఎనర్జీలో 160 గిగావాట్ల ఉత్పత్తికి లక్ష్యం నిర్దేశించుకున్నామని, దానికి అనుగుణంగా నెట్‌వర్క్‌ను కూడా అభివృద్ధి చేసుకోవాలని సూచించారు. ఏపీ గ్రీన్ ఎనర్జీ కారిడార్ పూర్తయితే రాష్ట్రంలో డేటా సెంటర్లకు అవసరమైన విద్యుత్తును సరఫరా చేసేందుకు ఈ నెట్‌వర్క్ బాగా ఉపకరిస్తుందని అభిప్రాయపడ్డారు. ఇక విద్యుత్తు మౌలిక సదుపాయాలు పెరిగితే ఆయా రంగాల్లో పెట్టుబడులు కూడా పెద్ద ఎత్తున వస్తాయని సీఎం వ్యాఖ్యానించారు. పీఎం సూర్యఘర్, పీఎం కుసుమ్ వంటి పథకాల అమలుపై సీఎం అధికారులతో చర్చించారు. రాష్ట్రవ్యాప్తంగా 200 మెగావాట్ల సామర్థ్యంతో ప్రభుత్వ భవనాల సోలరైజేషన్ ప్రక్రియను మొదలుపెట్టినట్టు అధికారులు సీఎంకి తెలిపారు. దీనిలో రెస్కో మోడల్ అనుసరిస్తున్నామన్నారు. నెట్ మీటరింగ్ విధానంలో సోలార్ ప్యానెల్స్ ఏర్పాటు చేయనున్నట్లు అధికారులు తెలిపారు. పైలట్ ప్రాజెక్టు కింద చిత్తూరు జిల్లాలోని 78 గురుకుల పాఠశాలలు, వసతి గృహాలను ఎంపిక చేసినట్లు చెప్పారు. అలాగే నెట్‌జీరో విధానంలో హెల్తీ క్యాంప్‌సలను తీర్చిదిద్దేలా సోలార్ ప్యానెళ్లు ఏర్పాటు చేసేందుకు 2,898 హాస్టళ్లు, స్కూళ్లు గుర్తించినట్టు వివరించారు. ప్రభుత్వ కార్యాలయాల్లో, స్కూళ్లలో సోలార్ వినియోగం పెరిగితే.. ప్రభుత్వంపై విద్యుత్తు భారం తగ్గుతుందని ఈ సందర్భంగా సీఎం వ్యాఖ్యానించారు. దీనిపై పూర్తిగా ఫోకస్ పెట్టాలన్నారు. ఎస్సీ, ఎస్టీలకు సంబంధించి 1,35,821 ఇళ్లకు సోలార్ ప్యానెళ్లు అమర్చామని, మిగిలిన వాటిని ఆగస్టు నెలాఖరులోగా పూర్తి చేయాలని సీఎం ఆదేశించారు. బీసీ వర్గాలకు రూ. 20 వేల సబ్సిడీతో 10 లక్షల ఇళ్లకు సోలార్ ప్యానెళ్లను బిగించాలని లక్ష్యం గా పెట్టుకున్నామని, వీటిని కూడా త్వరితగతిన పూర్తి చేయాలని సీఎం సూచించారు.

# వేశ్యావృత్తిలో ఉన్నవారిని వేధించొద్దు

**స్వచ్ఛందంగా ఉంటే అక్రమ రవాణా,**

**ఇతర కేసులు పెట్టొద్దు: సుప్రీం కోర్టు**



**న్యూఢిల్లీ, మే 29:**

స్వచ్ఛందంగా వేశ్యావృత్తిలో ఉన్నవారిని, అక్రమ రవాణాకు గురై బలవంతంగా వేశ్యావృత్తి (సెక్స్ ట్రాఫికింగ్)లో కూరుకుపోయిన వారిని ఒకేలా చూడొద్దని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. పూర్తి సమ్మతితో వేశ్యావృత్తిలో ఉన్నవారిని ట్రాఫికింగ్ బాధితులుగా చూడొద్దని, అదే ట్రాఫికింగ్ అయితే 'సమ్మతి' అనేదే చెల్లదని స్పష్టం చేసింది. స్వచ్ఛందంగా వేశ్యావృత్తిలో ఉన్నవారిపై అక్రమ రవాణా, ఇతర సీరియస్ క్రిమినల్ కేసులు పెట్టి వేధించవద్దని పేర్కొంది. అదే సమయంలో ట్రాఫికింగ్ బాధితులకు గౌరవప్రదమైన పునరావాసం పొందే హక్కు ఉందని తేల్చి చెప్పింది. మహిళలు, బాలికల అక్రమ రవాణా, బలవంతపు వేశ్యావృత్తికి సంబంధించి 'బాధితుల రక్షణ ప్రణాళిక'ను అనుసరించాలని ఆదేశించింది. ఈ మేరకు శుక్రవారం జస్టిస్ జేబీ పార్థీవాలా, జస్టిస్ ఆర్.మహదేవన్‌ల సుప్రీం ధర్మాసనం సంచలన తీర్పు వెలువరించింది. ఇది తమ హృదయాలను స్పృశించిన కేసు అని.. దేశవ్యాప్తంగా ఈ ప్రణాళికను పాటిస్తారని ఆశిస్తున్నామని పేర్కొంది. మహిళలు, బాలికల అక్రమ రవాణా, బలవంతపు వేశ్యావృత్తి అంశంపై దాఖలైన ప్రజాహిత వ్యాజ్యంపై భిన్నమైన కోణాల్లో సుదీర్ఘంగా విచారించిన సుప్రీంకోర్టు తాజా ఆదేశాలు జారీ చేసింది. దీనిపై తరచూ విచారణ జరుపుతూ.. అమికస్ క్యూరీలుగా నియమితులైన న్యాయవాదులు, మహిళా, బాలల హక్కుల సంస్థలు, లీగల్ సర్వీసెస్ అథారిటీలు, వివిధ ప్రభుత్వ విభాగాల వాదనలు విని, సూచనలు, సలహాలు స్వీకరించింది. సెక్స్ ట్రాఫికింగ్ బాధితులు, ఆశ్రయ గృహాల పరిస్థితి, ట్రాఫికింగ్ నిరోధన చట్టాల అమలు, వాటి దుర్వినియోగం తదితర అంశాలను పరిశీలించి.. తాజాగా కీలక ఆదేశాలు జారీ చేసింది.

# గురుకుల ఇంటర్ ప్రవేశ పరీక్ష ఫలితాల విడుదల

**తొలి విడతలో 18,401 మందికి సీట్లు**

**హైదరాబాద్: మే 29**

తెలంగాణ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ ఎడ్యుకేషనల్ ఇనిస్టిట్యూషన్స్ సొసైటీ ఆధ్వర్యంలోని సైనిక పాఠశాలలు, సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్, నాన్-సీఓఈ, ఒకేషనల్ జూనియర్ కళాశాలలకు సంబంధించి ఇంటర్మీడియట్ ప్రవేశ పరీక్ష ఫలితాలు విడుదలయ్యాయి. సచివాలయంలో శుక్రవారం నిర్వహించిన కార్యక్రమంలో మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ఫలితాలను విడుదల చేశారు. రాష్ట్రవ్యాప్తంగా గురుకుల విద్యాసంస్థల్లో 19,740 సీట్లు అందుబాటులో ఉన్నాయి. ఇందుకోసం మే 15న నిర్వహించిన ప్రవేశ పరీక్షకు 39,052 మంది విద్యార్థులు హాజరయ్యారు. వీరిలో ఫేజ్-1లో 18,401 మంది సీట్లు పొందారు. రాష్ట్రవ్యాప్తంగా ఇంకా 1,339 సీట్లు మిగిలి ఉన్నాయి. జూన్ ఒకటో తేదీ నుంచి ఇంటర్మీడియట్ కళాశాలలు పునఃప్రారంభం కానున్నాయి. అయితే, ఫేజ్-1లో సీట్లు పొందిన విద్యార్థులు అన్ని రకాల ఒరిజినల్ ధ్రువపత్రాలతో జూన్ 7 లోపు సంబంధిత కళాశాలల్లో చేరాలని మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ఈ సందర్భంగా కోరారు. జూన్ 1 నుంచే కళాశాలలు పున:ప్రారంభం అవుతున్నందున, విద్యార్థులు నష్టపోకుండా మొదటి రోజు నుంచే వారిని కళాశాలలకు పంపాలని తల్లిదండ్రులకు విజ్ఞప్తి చేశారు.

## ఏరియా ఆసుపత్రిని సందర్శించిన సిఎంఓ




**రామకృష్ణాపూర్, మే 29, (మన సమాజం):**
మందమర్రి ఏరియా రామకృష్ణాపూర్ సింగరేణి ఏరియా ఆసుపత్రిని సీఎంవో డా. కిరణ్ రాజ్ శుక్రవారం సందర్శించారు. కార్మికులకు అందిస్తున్న వైద్యంపై డివైసిఎంఓ మధు కుమార్ ను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కార్మికులకు వైద్యం అందించడానికి అవసరమైన సౌకర్యాలను యాజమాన్యం కల్పిస్తుంది అన్నారు. అలాగే సూపర్ స్పెషాలిటీ వైద్య సేవలు అందించడానికి సిద్ధంగా ఉన్నట్లు పేర్కొన్నారు. అలాగే రామగుండంలో గుండెకు సంబంధించిన వైద్య సేవలను అందుబాటులోకి తెస్తున్నామని సింగరేణి ఉద్యోగులు వారి కుటుంబ సభ్యులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## ప్రభుత్వ ఆస్తులను ధ్వంసం చేస్తే సహించేది లేదు..
## హెచ్చరించిన డిసిసి అధ్యక్షులు రఘునాథ్ రెడ్డి



**రామకృష్ణాపూర్,మే 29, (మన సమాజం):**
చెన్నూరు మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ ప్రభుత్వ ఆస్తులను ధ్వంసం చేసే కుట్రలు చేస్తూ కార్మికులను రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేయడం పై మంచిర్యాల జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పిన్నింటి రఘునాథరెడ్డి రామకృష్ణాపూర్ పట్టణ ప్రధాన కార్యదర్శి ఎర్రబెల్లి రాజేష్ మండిపడ్డారు . స్థానిక పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడారు. సింగరేణి జిఎం కార్యాలయం, సింగరేణి భవన్, రైలు పట్టాలు కోయడం లాంటి వాటికి కార్యకర్తలను కార్మికులను రెచ్చగొడుతూ ఉసిగొలుపుతున్న బాల్క సుమన్ పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ప్రజల కష్టాలను పరిష్కరించడానికి ముందుకు రావలసిన బాల్క సుమన్ ప్రభుత్వ ఆస్తులను నష్టపరిచే విధంగా చూస్తే రాబోయే ఎన్నికల్లో ప్రజలు తగిన బుద్ధి చెప్తారని పలికారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు పల్లె శ్రీదేవి, శిరీష, నాయకులు రమేష్, సత్యనారాయణ, సత్యపాల్, శ్రీనివాస్, ప్రకాష్, సురేందర్, రాజ్ కుమార్, పుష్ప, దీప, సృజన పాల్గొన్నారు.

## బాల్క సుమన్ వాఖ్యలను ఖండించిన అబ్దుల్ అజీజ్




**రామకృష్ణాపూర్, మే 29, (మన సమాజం):**
చెన్నూరు మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ కార్మికులను, కార్యకర్తలను రెచ్చగొట్టే విధంగా చేసిన వాఖ్యలను కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి అబ్దుల్ అజీజ్ తీవ్రంగా ఖండించారు. పట్టణంలోని ఆయన నివాసంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. సింగరేణి ఆస్తులను ధ్వంసం చేయాలంటూ కార్యకర్తలను రెచ్చగొట్టే విధంగా మాట్లాడిన బాల్క సుమన్ పై మానవ హక్కుల కమిషన్ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. బిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో ఉన్న సమయంలో చెన్నూరు ఎమ్మెల్యేగా ఉన్న బాల్క సుమన్ ఈ ప్రాంత యువతను చెడు మార్గంలోకి తీసుకెళ్లారే తప్ప ఉపాధి అవకాశాలను కల్పించలేదని మండిపడ్డారు. నియోజకవర్గ అభివృద్ధిపై రాష్ట్ర మంత్రి వివేక్ వెంకటస్వామి ఒక విజన్ తో ముందుకెళు తున్నారని, నిత్యం ప్రజల్లో ఉంటూ ప్రత్యక్షంగా సమస్యలను తెలుసుకుంటూ వాటి పరిష్కార దిశగా ప్రత్యేకంగా నిధులను తీసుకొస్తున్నారన్నారు . చిత్తశుద్ధి లేని బాల్క సుమన్ ను వచ్చే ఎన్నికల్లో చిత్తుగా ఓడించి హైదరాబాద్ కి పరిమితం చేస్తామని నొక్కి చెప్పారు. ఈ సమావేశంలో పార్టీ జిల్లా కార్యదర్శి గోపతి బానేష్, నాయకులు గాండ్ల సమ్మయ్య, మహంకాళి శ్రీనివాస్, మెట్ట సుధాకర్ పాల్గొన్నారు.

## సంచలన పీఎంజే రాబరీ కేసు
## సూత్రధారి సుభోధ్ సింగ్ అరెస్ట్

**కరీంనగర్ మే 29**
కరీంనగర్ పట్టణంలో ఇటీవల పీఎంజే జ్యువెలరీలో పనిచేసే ఉద్యోగులపై కాల్పులు జరిపి దోపిడీకి పాల్పడిన సంచలన రాబరీ కేసులో ప్రధాన నిందితుడు, సూత్రధారి అయిన సుభోధ్ సింగ్‌ను కరీంనగర్ పోలీసులు బీహార్ రాష్ట్రంలోని పూర్ణియా జైలు నుంచి పీటీ వారెంట్‌పై అదుపులోకి తీసుకున్నట్లు పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం తెలిపారు.

# చెన్నూర్‌లో నకిలీ విత్తనాలపై ఉక్కుపాదం

**విత్తనాలు, ఎరువుల దుకాణాలపై పోలీస్-వ్యవసాయ శాఖ సంయుక్త తనిఖీలు**

**నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవని వ్యాపారులకు హెచ్చరిక**





**మంచిర్యాల,మే 29,(మన సమాజం) :**
జిల్లాలోని చెన్నూర్ పట్టణంలో నకిలీ విత్తనాల విక్రయాలను అరికట్టేందుకు చెన్నూర్ టౌన్ ఇన్‌స్పెక్టర్ బన్సీలాల్ ఆధ్వర్యంలో వ్యవసాయ శాఖ ఏడీఈ, ఏఓ అధికారులతో కలిసి విత్తనాలు, ఎరువుల దుకాణాలు, గోదాములపై విస్తృత స్థాయిలో తనిఖీలు నిర్వహించారు.వ్యవసాయ సీజన్ ప్రారంభం కావడంతో రైతులకు నాణ్యమైన విత్తనాలు అందేలా ప్రత్యేక చర్యలు చేపట్టినట్లు అధికారులు తెలిపారు. తనిఖీల సందర్భంగా దుకాణాల్లో నిల్వ ఉంచిన విత్తనాల బిల్లులు, లైసెన్సులు, స్టాక్ రిజిస్టర్లు, నిల్వ విధానం తదితర అంశాలను పరిశీలించారు.అనుమానాస్పద విత్తనాలను విక్రయించినా, నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించినా కఠిన చర్యలు తీసుకుంటామని వ్యాపారులను హెచ్చరించారు. రైతులు ధృవీకరించిన దుకాణాల నుంచే విత్తనాలు కొనుగోలు చేయాలని, తప్పనిసరిగా బిల్లులు తీసుకోవాలని అధికారులు సూచించారు.ఎవరైనా నకిలీ విత్తనాలు విక్రయిస్తున్నట్లు తెలిసిన వెంటనే పోలీసులకు లేదా వ్యవసాయ శాఖ అధికారులకు సమాచారం అందించాలని కోరారు. రైతులను మోసం చేసే వారిపై చట్టపరమైన చర్యలు తప్పవని చెన్నూర్ టౌన్ ఇన్‌స్పెక్టర్ బన్సీలాల్ స్పష్టం చేశారు.

# కోరుట్లలో దేవాలయాల సమీపంలో కాళేబరాలు పడవేత ఘటనపై ఫిర్యాదు..

**హిందూ నాయకులపై దురుసుగా ప్రవర్తించినా SI చిరంజీవి**

**ఎస్సై చిరంజీవి వ్యవహారంపై హిందూ సంఘాల ఆగ్రహం**

**జగిత్యాల మే 29**
బజరంగ్ దళ్ మరియు విశ్వహిందూ పరిషత్ నాయకులు కోరుట్ల పట్టణంలో జరిగిన ఘటనపై మెట్టుపల్లి డీఎస్పీకి ఫిర్యాదు చేశారు.నిన్న బక్రీద్ సందర్భంగా గోవధ చేసి, ఆ కాళేబరాలను కోరుట్ల పట్టణంలోని జాతీయ రహదారి పక్కన ఉన్న శ్రీ లక్ష్మి నారాయణ దేవాలయం హనుమాన్ దేవాలయం పరిసరాల్లో ఉద్దేశ్యపూర్వకంగా పడవేసినట్లు ఆరోపిస్తూ వారు పోలీసులకు ఫిర్యాదు సమర్పించారు. ఈ ఘటన హిందువుల మనోభావాలను దెబ్బతీయడంతో పాటు, పట్టణంలో శాంతి భద్రతలకు భంగం కలిగించేలా ఉందని వారు పేర్కొన్నారు.కొందరు వ్యక్తులు కోరుట్లలో శాంతియుతంగా ఉన్న హిందువులను రెచ్చగొట్టి గొడవలకు దారితీసే ప్రయత్నం చేస్తున్నారని, ఈ ఘటన దానికి నిదర్శనమని వారు ఆరోపించారు. సంఘటన స్థలానికి చేరుకున్న హిందువులు సంబంధిత ఆటో ఫొటోలు, ఆటో నంబర్‌ను కోరుట్ల ఎస్ఐ చిరంజీవి కి అందజేసి, ఇలాంటి ఘటనలు మళ్లీ పునరావృతం కాకుండా బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరినట్లు తెలిపారు. అయితే, ఎస్ఐ చిరంజీవి హిందువులపైనే అనుమానాలు వ్యక్తం చేస్తూ దురుసుగా ప్రవర్తించారని ఆరోపిస్తూ, ఆయన వ్యవహారశైలిపై కూడా డీఎస్పీకి



ఫిర్యాదు చేసినట్లు నాయకులు వెల్లడించారు. ఘటనపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు.


# కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్తా

**పార్టీ పటిష్టతకు పాటుపడతా**

**57 ఎంబీఎస్ఈ కులాల హక్కుల పోరాట సమితి**

**జాతీయ వ్యవస్థాపక అధ్యక్షులు బైరి వెంకటేశం కు ఘనంగా సన్మానం**

**టీపీసీసీ ఎస్సీ సెల్ రాష్ట్ర సెక్రెటరీ కొండ్లెపు అర్జున్ (మోచి)**



**జగిత్యాల మే 29**
టిపిసిసి ఎస్సి సెల్ డిపార్ట్మెంట్ రాష్ట్ర సెక్రటరీగా ఇటీవల నియాకమైన కొండ్లేపు అర్జున్ (మోచి) 57 ఎంబిఎస్సి కులాల హక్కుల పోరాట సమితి జాతీయ వ్యవస్థాపక అధ్యక్షులు బైరి వెంకటేశం ను గురువారం సిద్దిపేట లోని వారి స్వగృహంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కొండ్లెపు అర్జున్ బైరి వెంకటేశం కు శాలువా కప్పి ఆత్మీయ సన్మానం చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ... అత్యంత వెనుకబడిన షెడ్యూల్ కులాల బలోపేతం కోసం కృషి చేస్తానని కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి పార్టీ పటిష్టతకు పాటుపడతానని పేర్కొన్నారు. ఇట్టి అవకాశం కల్పించి తన నియామకానికి సహకరించిన పిసిసి అధ్యక్షుడు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్, పిసిసి డిపార్ట్మెంట్ చైర్మన్ మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ, 57 ఎంబిఎస్సి కులాల హక్కుల పోరాట సమితి జాతీయ వ్యవస్థాపక అధ్యక్షులు బైరి వెంకటేశం కి కృతజ్ఞతలు తెలిపారు.

# నీటి వివాదాలకు సామరస్యమే పరిష్కారం

తెలుగు రాష్ట్రాలు విడిపోయి దశాబ్దం దాటినా నీటి వివాదం మాత్రం ఇంకా సమసిపోలేదు. కృష్ణా, గోదావరి జలాల పంపిణీ విషయంలో ఆంధ్రప్రదేశ్-తెలంగాణల మధ్య కొనసాగుతున్న వివాదం చూస్తే, 'ఇది నిజంగా పరిష్కారం కాని సమస్యేనా? అనే ప్రశ్న తలెత్తుతుంది. కృష్ణా నీటి వివాద పరిష్కారానికి చట్టాలున్నాయి, కమిషన్లున్నాయి. బచావత్ ట్రిబ్యునల్, బ్రిజేష్ కుమార్ ట్రిబ్యునల్ వంటి బోర్డులు, కేంద్ర జలశక్తి మంత్రిత్వ శాఖ... అన్నీ ఉన్నాయి. కానీ, నీటిని రాజకీయ అస్త్రంగా మార్చడంతోనే అసలు సమస్య మొదలవుతోంది. కృష్ణానది వార్షిక సగటు నీటి లభ్యత 2,578 టీఎంసీలు. బచావత్ ట్రిబ్యునల్ ప్రకారం.. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్?కు 811 టీఎంసీల నీటిని కేటాయిం చారు. 2014లో రాష్ట్ర విభజన అనంతరం ఆంధ్రప్రదేశ్‌కు 512 టీఎంసీలు (సుమారు 63శాతం), తెలంగాణకు 299 టీఎంసీల (సుమారు 37 శాతం) కేటాయింపు లపై, అప్పటి ముఖ్యమంత్రులుగా ఉన్న చంద్రబాబు, కేసీఆర్ సమక్షంలో అపెక్స్ కౌన్సిల్ సమావేశంలో ఒప్పందం జరిగింది. ఇవి తాత్కాలిక ఏర్పాట్లు మాత్రమే, శాశ్వత కేటాయింపులు కావు. తెలంగాణకు 299 టీఎంసీలు చాలని అపెక్స్ కౌన్సిల్?లో సంతకం చేసిన కేసీఆర్, అధికారం దూరమయ్యాక నేడు జల రాజకీయం చేస్తున్నారు. ప్రజల్లో భావోద్వేగాలు, సెంటిమెంటును రగిలించి రాజకీయంగా లబ్ధిపొందాలన్న దురాశతోనే నీటి నిప్పును రాజేస్తున్నారు.

MANA SAMAJAM

మన సమాజం

తెలుగు డిజిటల్ దినపత్రిక

శనివారం, మే 30, 2026

# ప్రాథమిక ఆరోగ్య కేంద్రం బిక్నూర్ నందు స్టాఫ్ నెలవారి సమావేశం



**భిక్నూర్ మే 29:** మండల కేంద్రంలోనిప్రాథమిక ఆరోగ్య కేంద్రం బిక్నూర్ నందు స్టాఫ్ నెలవారి సమావేశం నిర్వహించబడినది. మండలంలోని 7 ఉపకేంద్ర లోని ఆరోగ్య కార్యకర్తలు,సూపర్వైజర్ లు, ఫార్మసిస్ట్, ల్యాబ్ టెక్నీషియన్,స్టాఫ్ నర్సస్ తో డా.ఏమీమా మేడం గారు మీటింగ్ ఏర్పాటుచేసి సిబ్బంది అందరికీ సమయపాలన పాటించాలని రికార్డులన్నీ అప్డేట్ చేసుకోవాలని అన్ని జాతీయ ఆరోగ్య కార్యక్రమాలను రివ్యూ చేస్తూ వెనకబడిన ఉపకేంద్ర సిబ్బందిని మెరుగుపరుచుకోవాలని ఆదేశించారు. జూన్ 28 రోజు పల్స్ పోలియో కార్యక్రమంబూత్ లెవెల్ నిర్వహించడానికి,29,30 హౌస్ టూ హౌస్ తిరిగి మిస్ అయిన 0-5 పిల్లలకు పోలియో చుక్కలు వేయడానికి రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది కాబట్టి యాక్షన్ ప్లాన్ రెడీగా చేయమని ఆదేశించారు..హై రిస్క్ ప్రాంతాలను గుర్తించి అక్కడ సర్వే చేసి ముఖ్యంగా ఇటుక బట్టీలు, కన్స్ట్రక్షన్ జరిగే ప్రదేశాలు, కంపెనీలు, పౌల్ట్రీ ఫారం లో సర్వే చేసి జీరో నుంచి ఐదు సంవత్సరాలలోపు పిల్లలను గుర్తించి నివేదికలు సిద్ధం చేసుకోవాలని ఆదేశించారు. ఇప్పటివరకు మండలంలో 218 బాలికలకు హెచ్ వాక్సినేషన్ ఇవ్వడం పూర్తి అయిందని మిగిలిన వారిని వ్యాక్సిన్ తీసుకోవాలని ప్రోత్సహించి ఆరోగ్య కేంద్రానికి పంపించాలని తెలిపారు. అలాగే ప్రతి గర్భిణీ స్త్రీలకు హెపాటైటిస్ టెస్ట్ లు చేయించాలని ఆదేశించారు. జూన్ మంత్ వర్షా కాలం మొదలవుతుంది కాబట్టి జూన్ మంత్ ను మలేరియా మంత్స్ గా ప్రభుత్వం నిర్ణయిస్తుంది కాబట్టి ఆరోగ్య కార్యకర్తలు ఆశా కార్యకర్తలు అందరు కూడా ఈ కాలంలో వ్యాపించే వ్యాధుల పట్ల అవగాహన కలిగి ఉండి ప్రజలకు వివరించాలని, కలుషితమైన నీటి ద్వారా వ్యాపించే వ్యాధులు డయేరియా, నీటి నిల్వ ఉండడం వల్ల దోమలు వృద్ధి చెంది వాటి తార మలేరియా, డెంగ్యూ వ్యాధులు వ్యాప్తి చెందే అవకాశం ఉంటుంది కాబట్టి ఈ నెల అంతా ఆశా కార్యకర్తలు, ఆరోగ్య కార్యకర్తలు లార్వా సర్వే, ఫీవర్ సర్వే పగడ్బందీగా నిర్వహించాలని తద్వారా మండలంలో ఈ వ్యాధులు ప్రబలకుండా అరికట్టవచ్చని సూచించారు.

# వీఓఏల నిరవధిక సమ్మెకు ముస్తాబాద్‌లో బీఆర్ఎస్ నాయకుల సంఘీభావం

### -వీఓఏల ఆరు డిమాండ్లను వెంటనే పరిష్కరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్




**రాజన్న సిరిసిల్ల, మే 29 :** రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండల కేంద్రంలో తెలంగాణ ఐకేపీ వీఓఏల జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో కొనసాగుతున్న నిరవధిక సమ్మెలో వీఓఏలకు ముస్తాబాద్ మండల బీఆర్ఎస్ పార్టీ నాయకులు సంఘీభావం తెలిపారు.ఈ కార్యక్రమంలో సెస్ డైరెక్టర్ సందుపట్ల అంజిరెడ్డి, ముస్తాబాద్ మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు భోంపెల్లి సురేందర్ రావు, ఉమ్మడి కరీంనగర్ జిల్లా మాజీ కో-ఆప్షన్ సభ్యుడు సర్వర్ పాషా, ముస్తాబాద్ పట్టణ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు ఏద్దండి నర్సింహా రెడ్డి, మాజీ ఉప సర్పంచ్ కొండ శ్రీనివాస్ గౌడ్, బీఆర్ఎస్ పార్టీ నాయకులు మెంగని మనోహర్, ముస్తాబాద్ మండల యువజన అధ్యక్షుడు శీలం స్వామి, మాజీ పట్టణ అధ్యక్షుడు గూడూరి భరత్, బీఆర్ఎస్ నాయకులు కోడె శ్రీనివాస్, మాజీ ఏఎంసీ వైస్ చైర్మన్ కొమ్మెట రాజామల్లు, సోషల్ మీడియా వారియర్స్ పరిదిపేట వెంకటేష్, గన్నే స్వామి, వంగూరి దిలీప్, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ వీఓఏలు కోరుతున్న ఆరు ప్రధాన డిమాండ్లను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. గ్రామ స్థాయిలో సేవలు అందిస్తున్న వీఓఏల సమస్యలను ప్రభుత్వం గుర్తించి న్యాయం చేయాలని కోరారు.వీఓఏల ప్రధాన డిమాండ్లు:వీఓఏలకు కనీస వేతనం రూ.20,000 ఇవ్వాలి.సెర్ప్ ఉద్యోగులుగా గుర్తించి హెచ్ఆర్ పాలసీ అమలు చేయాలి.అర్హత కలిగిన వీఓఏలకు సీసీలుగా పదోన్నతులు కల్పించాలి.వీఓఏలకు సాధారణ మరియు ఆరోగ్య బీమా సౌకర్యంగా రూ.20 లక్షల భీమా కల్పించాలి.ట్యాబ్‌లు మరియు ఇంటర్నెట్ సౌకర్యం అందించాలి.58 జి.ఓను సవరించాలి.ప్రభుత్వం వెంటనే స్పందించి వీఓఏల సమస్యలను పరిష్కరించాలని నాయకులు కోరారు.

# రాష్ట్రంలో ఎస్ హెచ్ జీ లకు బ్యాంక్ లింకేజ్ కింద 57 వేల కోట్ల రుణాలు పంపిణీ చేశాము

### ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్





**సిరిసిల్ల, మే 29 :** రాష్ట్రంలోని మహిళల ఆర్థిక అభివృద్దే ధ్యేయంగా పథకాలు అమలు చేస్తున్నామని ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ తెలిపారు.ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక కార్యాచరణలో భాగంగా మహిళా సంక్షేమ వారోత్సవాల కింద మహిళా స్వయం సహాయక సభ్యులకు బ్యాంక్ లింకేజీ రుణాల పంపిణీ కార్యక్రమాన్ని రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని ఎస్ఆర్కే ఫంక్షన్ హాల్ లో శుక్రవారం నిర్వహించగా ముఖ్య అతిథిగా ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. 337 సంఘాలకు బ్యాంక్ లింకేజీ కింద రూ. 40 కోట్లు, ఎఫ్ పీసీ, ఎఫ్ పీజీ సీఐఎఫ్ కింద 42 సంఘాలకు రూ.1 కోటి ఐదు లక్షలు శ్రీనిధి రూరల్ కింద 278 సంఘాలకు రూ.7 కోట్ల 13 లక్షలు బ్యాంక్ లింకేజీ మెప్మా రుణాలు 55 సంఘాలకు రూ.6 కోట్ల 33 లక్షలు శ్రీ నిధి మెప్మా 61 సంఘాలకు రూ. కోటి 50 లక్షల విలువైన చెక్కులను మహిళా సంఘాల బాధ్యులకు ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ అందజేశారు. అలాగే ధాన్యం కొనుగోలు కేంద్రాలు నిర్వహించే సంఘాలకు రూ.11,36,113 కమిషన్ చెక్కును అందజేశారు స్టాళ్లు ఏర్పాటు చేయగా ప్రభుత్వ విప్ జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ మాట్లాడుతూమార్చి 6 వ తేదీన 99 రోజుల కార్యాచరణలో సీఎం రేవంత్ రెడ్డి ప్రారంభించారని గుర్తు చేశారు వివిధ శాఖల ఆధ్వర్యంలో అమలు చేస్తున్న పథకాలపై వివరించడం భవిష్యత్తు ప్రణాళికల రూపకల్పనకు కార్యక్రమం కోసం ప్రభుత్వం ఈ కార్యాచరణ అమలు చేస్తుందని వివరించారు రాష్ట్రంలో మహిళా స్వయం సహాయక సంఘాలకు 57 వేల కోట్లు బ్యాంక్ లింకేజ్ రుణాలు మంజూరు చేశామని వెల్లడించారు రుణాలకు సంబంధించిన వడ్డీని తిరిగి చెల్లించామని తెలిపారు.ప్రతి మహిళను కోటీశ్వరులుగా చేసేందుకు ప్రజా ప్రభుత్వం వివిధ పథకాలు రుణాలను మంజూరు చేస్తుందని వివరించారు ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో 60 శాతం మహిళల సంఘాలకే ఇచ్చామని తెలిపారు .ప్రతి పథకంలో మహిళలకు ప్రాధాన్యం ఇస్తూ ముందుకు వెళ్తున్నామని, ప్రజలను మహిళలను భాగస్వా ములను చేసేందుకు కార్యక్రమాలు నిర్వహిస్తు న్నామని పేర్కొన్నారు కోటి మంది మహిళలకు ఇందిరా మహిళా శక్తి చీరలు పంపిణీ చేశామని సిరిసిల్ల లో 37వేల మందికి ఇస్తున్నామని వెల్లడించారు రెండో దశలో కోటి చీరలకు ఆర్డర్ ఇచ్చామని తెలిపారు.మహిళా సంఘాలకు మంజూరు చేసిన బస్సులతో ప్రతి నెలా రూ.68 వేల ఆదాయం వస్తుందని వివరించారు.జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ అధికార యంత్రాంగం ఆధ్వర్యంలో ఉత్తమ పనితీరుతో సేవలు అందిస్తున్నారని కొనియాడారు మహిళా సంఘాలకు ఆద్వర్యంలో ఎరువుల షాపు లు ఇవ్వాలని మహిళా సంఘాలకు ప్రతి మండలానికి ఒకటి రైస్ మిల్లు ఇవ్వాలని సూచించారు రాష్ట్ర ప్రభుత్వ పథకాలు దేశానికే ఆదర్శంగా ఉన్నాయని తెలిపారు మహిళలకు ఆర్టీసీ బస్ లలో ఉచిత ప్రయాణం పథకం కేరళలో కూడా అమలు చేస్తున్నారని గుర్తు చేశారు చక్కటి సంక్షేమ పథకాలు రాష్ట్రంలో అమలు అవుతున్నాయని తెలిపారు.అన్ని వర్గాల ప్రయోజనమే లక్ష్యంగా ప్రభుత్వం పథకాలు అమలు చేస్తుందని వివరించారు రైతులకు ఒకే సారి రూ. రెండు లక్షల రుణ మాఫీ చేశామని నూతన రేషన్ కార్డులు మంజూరు చేశామని సన్న బియ్యం పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు జిల్లాలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులు ఊపు అందుకున్నాయని పేర్కొన్నారు ఇండ్ల నిర్మాణాలకు ఐదు లక్షల ఆర్థిక సహాయం అందించడం ఎక్కడా లేదని స్పష్టం చేశారు వచ్చే నెల జూన్ 2వ తేదీ తరువాత మరిన్ని ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తామని తెలిపారు మహిళలు రాజకీయ రంగంలోకి కూడా రావాలని సూచించారు మన జిల్లా అన్ని విభాగాల్లో ఉత్తమ ప్రతిభ చూపి మిగతా జిల్లాలకుఆదర్శంగానిలవాలని ఆకాంక్షించారు.జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ మార్చి 6 వ తేదీన సీఎం రేవంత్ రెడ్డి ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని ప్రారంభించారని గుర్తు చేశారు. 10 థీమ్ లతో 10 శాఖల ఆద్వర్యంలో వివిధ కార్యక్రమాలను విజయ వంతంగా అమలు చేస్తున్నామని వెల్లడించారు మహిళా సంక్షేమ వారోత్స వాల్లో భాగంగా బాల్య వివాహాల నిర్మూలన మహిళలపై లైంగిక వేధింపుల నివారణ నిషేధము పరిష్కారాల చట్టం 2013 వివిధ అంశాలపై అవగాహన కల్పించామని వెల్లడించారు జిల్లాలోని మహిళా సంఘాలు తీసుకుంటున్న రుణాలు సద్వినియోగం చేసుకోవాలని, స్వయం ఉపాధి వైపు ఉపయోగించాలని పిలుపు నిచ్చారు.మహిళా స్వయం సహాయక సంఘాల ఎన్ పీఏ తక్కువగా ఉందని తెలిపారు మన జిల్లా నుంచి ఉత్తమ అవార్డ్ తీసుకున్నామని గుర్తు చేశారు. బ్యాంక్ రుణాలను తినుబండారాలు కిరాణా షాప్ మగ్గం వర్క్ ఇతర ఉపాధి పొందే వాటి కోసం సద్వినియోగం చేసుకోవాలని సూచించారు ఇంకా ప్రభుత్వ సబ్సిడీ పథకాలు ఉన్నాయని వాటి వివరాలు సంబంధిత శాఖల వద్ద పొందాలని పిలుపు నిచ్చారు.జిల్లాలో ఆయా మండలాలకు కేటాయించిన బస్సులతో ప్రతి నెలా ఆదాయం వస్తుందని వివరించారు సోలార్ ప్లాంట్ పెట్రోల్ బంక్ ఇచ్చేందుకు ప్రణాళిక సిద్ధం చేస్తున్నామని తెలిపారు.ధాన్యం కొనుగోళ్లు మహిళా సంఘాల ఆద్వర్యంలోకొనసాగుతున్నాయని విజయవంతంగా కొనుగోలు చేస్తున్నారని వెల్లడించారు.వృద్ధ మహిళలు కిశోర బాలికలకు మహిళా సంఘాల ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. బ్యాంక్ ల కార్యకలాపాలు అకౌంట్ తీయడంపై అవగాహన కిశోర బాలికలకు వస్తుందని వారు సామాజిక అంశాలు స్వయం సమృద్ధి తదితర అంశాలపై చర్చా చేయాలని సూచించారు ప్రజా ప్రభుత్వం మహిళలే లక్ష్యంగా పథకాలు అమలు చేస్తుందని స్కూల్ యూనిఫాంలు కుట్టించే బాధ్యత అమ్మ ఆదర్శ పాఠశాల మరమ్మత్తు పనులు మహిళా సంఘాలతో చేయించామని వివరించారు ఇందిరా మహిళా శక్తి చీరలు పంపిణీ చేస్తున్నామని తెలిపారు మహిళా సంఘాలకు ఏమైనా స్వయం ఉపాధి ఆలోచనలు ఇతర సహాయం కోసం అధికార యంత్రాంగం సహకారం అందిస్తుందని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ వివరించారు. కార్యక్రమంలో వేములవాడ మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు, వీర్నపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ రాములు నాయక్, డీఆర్డీఓ లక్ష్మీనారాయణ, జిల్లా సంక్షేమ అధికారి లక్ష్మీరాజం, మెప్మా ఏవో మీర్జా ఫసహత్ అలీ బేగ్, లీడ్ బ్యాంక్ మేనేజర్ మల్లికార్జున రావు. తహసీల్దార్ మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# పల్లెటూర్లో మాయమైపోతున్న చెరువులు. కుంటలు

### చే యువజన సంఘం ఆర్గనైజర్ దోసపాటి గణేష్ . మీడియా ముఖంగా మాట్లాడుతూ. ఇట్ల వాపోయారు



**గరిడేపల్లి, మే 29 :** సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండలం రాయినిగూడెం గ్రామం లోని సూరందేవి చెరువు కబ్జాలకు గురవుతుంది. అదేవిధంగా. ఆనకట్టలు లేక చెరువులో నీళ్లు వర్షపు నీరు నిల్వ ఉండకుండా వృధా అవుతున్నాయి. ఇట్టి సమస్యను, గతంలో గ్రామ ప్రజలు అప్పుడు ఉన్నటువంటి ఎమ్మెల్యేలకు నాయకులకు తెలియజేసిన ప్రయోజనం లేకుండా పోయింది, ఇకనైనా నీటిపారుదల శాఖ మంత్రి ఇట్టి సమస్యను పట్టించుకోని మా గ్రామానికి, ఆనకట్టలు నిర్మించి మా చెరువులో నీళ్లను రైతులకు అవసరం ఏవిధంగా నిలువ ఉండేలా ఒక ఆనకట్ట లిఫ్ట్ ప్రాజెక్ట్ ఏర్పాటు చేయగలరని మరియు కబ్జాదారులకు ఎన్నిసార్లు నోటీసులు జారీచేసిన. పట్టించుకోని కబ్జాదారులు. ఇకనైనా అధికారులు చొరవ తీసుకోవాల్సిందిగా. అధికారులకు దోసపాటి గణేష్ పత్రిక ముఖంగా తెలియపరు.

# తెలంగాణలోనే తొలి ఘనత.. గూడెం గ్రామంలో వడ్ల కొనుగోలు పూర్తిహమాలి కార్మికులకు సన్మానం

### - చేసిన సర్పంచ్ తాటిపల్లి శంకర్



**రాజన్న సిరిసిల్ల మే 29 :** రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండలం గూడెం గ్రామం తెలంగాణ రాష్ట్రంలోనే ప్రత్యేక గుర్తింపు పొందింది. రాష్ట్రంలో మొట్టమొదటిసారిగా వడ్ల కొనుగోలు ప్రక్రియను పూర్తిగా ముగించిన గ్రామంగా గూడెం నిలిచింది. గ్రామంలో మొత్తం 33 వేల క్వింటాళ్ల వడ్ల కొనుగోలు విజయవంతంగా పూర్తికావడంతో ఈ కార్యక్రమంలో కీలక పాత్ర పోషించిన హమాలి కార్మికులకు గ్రామ సర్పంచ్ తాటిపల్లి శంకర్ ఆధ్వర్యంలో చిరు సత్కారం నిర్వహించారు.ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా వడ్ల కొనుగోలు ప్రక్రియను వేగంగా పూర్తి చేయడంలో హమాలి సోదరులు, ఐకేపీ సిబ్బంది, రెవెన్యూ అధికారులు, గ్రామ పెద్దలు సమిష్టిగా కృషి చేశారని తెలిపారు. గ్రామం రాష్ట్రంలోనే తొలి స్థానంలో నిలవడం గర్వకారణమని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎక్స్ ఎంపీటీసీ బొప్పా శ్రీధర్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ చిట్టి చిట్టినేని అంజన్నరావు, మాజీ వైస్ ఎంపీపీ శ్రీనివాసరావు, ఎంఆర్వో, ఐకేపీ సిబ్బంది, వార్డు సభ్యులు, పాలకవర్గ సభ్యులు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# చిన్నారుల ఆరోగ్యవంతమైన ఎదుగుదల విద్యభివృద్ధికి అంగన్వాడీ కేంద్రాలు కృషి చేస్తాయి

### శాత్రాజుపల్లిలో నూతన అంగన్వాడీ కేంద్రాన్ని ప్రారంభించిన రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్



**వేములవాడ మే 29 :** చిన్నారుల ఆరోగ్యవంతమైన ఎదుగుదల విద్యభివృద్ధికి అంగన్వాడీ కేంద్రాలు కృషి చేస్తాయని రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పేర్కొన్నారు.శుక్రవారం ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా మహిళా సంక్షేమ వారోత్సవాల్లో పాల్గొనీ వేములవాడ పట్టణంలోని శాత్రాజుపల్లి నూతన అంగన్వాడీ కేంద్రాన్ని రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు.ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో ప్రజా ప్రభుత్వంలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా 99 రోజుల ప్రణాళిక పెట్టుకొని ప్రతి వారం ఒక్కో శాఖ ఆధ్వర్యంలో గ్రామ,మండల,నియోజకవర్గ,జిల్లా స్థాయిలో పలు కార్యక్రమాలు చేస్తూ ముందుకు పోతున్నట్లు తెలిపారు.చిన్నారుల సమగ్ర అభివృద్ధికి అంగన్వాడీ కేంద్రాలు కీలకంగా పనిచేస్తాయని అన్నారు.గర్భిణీలు,బాలింతలు మరియు చిన్నారులకు పోషకాహారం,ప్రాథమిక విద్య అందించడంలో ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటోందని పేర్కొన్నారు.గ్రామీణ ప్రాంతాల్లో విద్యా,ఆరోగ్య సేవలను మరింత బలోపేతం చేయడమే ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు.పసిపిల్లలలో పోషకాహార లోపాలను నివారించేందుకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపడుతోందని తెలిపారు.గర్భిణీలు,బాలింతలకు నాణ్యమైన పోషకాహారం అందించడంతో పాటు చిన్నారులకు ప్రాథమిక విద్య,ఆరోగ్య సంరక్షణ సేవలు అందించడంలో అంగన్వాడీ వ్యవస్థ ఎంతో ఉపయోగపడుతోందన్నారు.పక్క భవనాలు లేని అంగన్వాడీ కేంద్రాలకు ఉచిత విద్యుత్ అందజేస్తున్నామని తెలిపారు.రాష్ట్రంలో విద్యా విధానంలో సమూల మార్పులు చేపడుతున్నట్లు తెలిపారు.యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ మంజూరు అయిందని,రూ.200 కోట్లతో 20 ఎకరాల్లో నిర్మిస్తున్నామని వెల్లడించారు.నాణ్యమైన భోజనం,విద్య అందిస్తామని తెలిపారు.కాస్మోటిక్,డైట్ చార్జీలు పెంచామని,తెలంగాణ పబ్లిక్ స్కూళ్లు రానున్నాయని పేర్కొన్నారు.నియోజకవర్గానికి ఒకటి వస్తాయని,ఒక్కో స్కూల్ లో 1500 మంది విద్యార్థులు చదివే అవకాశం ఉందని వెల్లడించారు.రాష్ట్రంలో మొత్తం 36 వేల బెడ్స్ ఆసుపత్రుల్లో అందుబాటులోకి రానున్నాయని తెలిపారు.రైతు ప్రయోజనాలకు రాష్ట్ర ప్రభుత్వం పెద్ద పీట వేస్తున్నట్లు తెలిపారు.జగిత్యాల పొలాసా తరహాలో వేములవాడ నియోజకవర్గ పరిధిలో మర్రిపల్లి గ్రామంలో 40 ఎకరాల్లో నూతన రైతు విజ్ఞాన కేంద్రాన్ని ఏర్పాటు చేసాం అన్నారు.తద్వారా రైతులకు నూతన వ్యవసాయ విధానంలో,నూతన వంగడాలతో రైతులు వ్యవసాయం చేసేలా ప్రోత్సాహకం అందజేయున్నట్లు తెలిపారు.శాత్రాజుపల్లిలో నిర్మాణంలో ఉన్న ఆసుపత్రునీ తొందర్లోనే పూర్తి చేసుకొని త్వరలోనే ప్రారంభం చేసుకుందాం అన్నారు.మార్కెట్ కమిటీ చైర్మన్ రొండి రాజు,మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు వైస్ చైర్మన్ నరాల శేఖర్,కౌన్సిలర్లు ఏనుగు జ్యోతి తిరుపతిరెడ్డి,గుడిసె సంతోష కరుణాకర్,తుమ్ మధు,కాంగ్రెస్ నాయకులు సంఘ స్వామి యాదవ్,కొల్లూరి ధర్మేందర్,లింగంపల్లి కిరణ్,అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# కూలిన న్యాయం..

మణిపూర్ ఘోరకలిలో సామూహిక అత్యాచారానికి గురైన ఒక యువతి ఇటీవల మరణించింది. కుకీ తెగకు చెందిన ఈమెను 2023 మే 15న మీతీ తెగకు చెందిన నలుగురు యువకులు జీపులో అపహరించుకుపోయి బిష్ణుపూర్ కొండల్లో సామూహిక అత్యాచారానికి పాల్పడ్డారు. ఆ తరువాత ఆమెను తమ తెగకు చెందిన అరంబాయ్ తెంగోల్ అనే మిలిటెంట్ గ్రూప్?కు అప్పగించారు. వారు ఆ రాత్రంతా ఆమెపై అఘాయిత్యానికి పాల్పడ్డారు. తెల్లవారిన తరువాత బాత్‌రూమ్‌కు వెళ్ళడానికి వారిలో ఒకడు ఆమె కట్లు విప్పడంతో ఎలాగో తప్పించుకొని కూరగాయల ఆటోలో దాక్కొని వెనక్కు రాగలిగింది. సమస్త వ్యవస్థలు మీతీల ఆధిపత్యంలో ఉంటూ, శాంతిభద్రతలు అత్యంత క్షీణదశలో ఉన్న కారణంగా ఆమె ఎటూ కదల్లేకపోయింది. రహస్యంగా కుకీల ఆశ్రయంలో ఉంటూ, నాగాలాండ్‌లోని ఒక ఆస్పత్రిలో కొంతకాలం చికిత్స తీసుకున్న తరువాత ఆమె స్వరాష్ట్రంలో తనపై జరిగిన ఘోరంపై జూలై 21న కొంతమంది సాయంతో ఫిర్యాదు చేసింది. నిందితులకోసం తీవ్రంగా గాలిస్తున్నామని, ఇంకా ఎవరినీ అరెస్టు చేయలేదని నెలరోజుల తరువాత ప్రకటించిన పోలీసులు ఇప్పటికీ అదేమాటమీద నిలబడ్డారు. భౌతికంగానూ, మానసికంగానూ కుంగిపోయిన ఆమె తనకు న్యాయం చేకూర్చని ఈ లోకం నుంచి నిష్క్రమించింది. ఈ మూడేళ్ళలో ఇరుగుపొరుగు రాష్ట్రాలతో సహా వివిధ ఆస్పత్రుల్లో ఆమెకు చికిత్స చేయించినా ప్రయోజనం లేకపోయింది. గాయాల ప్రభావంతో, తీవ్ర మనోవేదనతో ఆమె జీవచ్ఛవంలాగా మారిపోయింది. తరచుగా స్పృహ



తప్పి పడిపోయేదని, కన్నుమూసే ఆఖరుక్షణంవరకూ ఆ ఘోరాన్ని మరిచిపోలేదని, అవమాన భారంతో పాటు, నిందితుల్లో ఒక్కరినీ ఇప్పటి వరకూ అరెస్టుచేయకపోవడం ఆమెను మరింత కుంగదీసిందని తల్లి బాధపడుతోంది. చలాకీగా, నవ్వుతూ గలగలామాట్లాడే తన కుమార్తె తనతో తప్ప మిగతావారితో మాట్లాడటం మానేసిందని, ఒంటరిగా గదిలో ఉంటూ వొణికిపోయేదని ఆ తల్లి ఆవేదన చెందింది. మణిపూర్?లో మే తొలివారంలో మంటలు రేగి, అనతికాలంలోనే ఉధృతంగా సాగిన నేరాలూ ఘోరాలమీద ఎవరూ నోరువిప్పని, ఏ వ్యవస్థలూ అడ్డుపడని వాతావరణం ఎంతోకాలం యథేచ్ఛగా కొనసాగింది. ఇద్దరు కుకీ యువతులను మీతీ తెగకు చెందినవారు నగ్నంగా ఊరేగిస్తున్న వీడియో ఒకటి వెలుగుచూస్తే కానీ, అక్కడి తీవ్రత బాహ్య ప్రపంచానికి తెలియరాలేదు. కానీ, దీనికి నెలరోజుల ముందే నార్త్? అమెరికన్? మణిపూర్? ట్రైబల్? అసోసియేషన్? వంటి సంస్థలు జాతీయ మహిళా కమిషన్?కు చేసిన ఫిర్యాదులో మొత్తం ఆరు దారుణాలను ప్రస్తావిస్తే అందులో ఈ ముగ్గురు మహిళలకు సంబంధించిన రెండు ఘటనలూ ఉన్నాయి. మణిపూర్?లో జరుగుతున్నదేమిటో తెలిసి కూడా ఢిల్లీ పెద్దలతో పాటు, అత్యున్నత సంస్థలు, వ్యవస్థలు స్పందించలేదన్నది నిజం. కుకీ, మీతీ తెగల మధ్య సుదీర్ఘకాలం సాగిన ఆ ఊచకోతల్లో వందలమంది మరణించారు, అనేకమంది మహిళలు అత్యాచారాలకు గురైనారు. మీతీ ముఖ్యమంత్రి బీరేన్?సింగ్? ఒక పథకం ప్రకారం కుకీ--జోలపై ఈ హింసను అనుమతించి, మీతీలకు ఆశీస్సులతో పాటు ఆయుధాలు సైతం అందించి తీవ్రంగా అప్రదిష్టపాలైనా బీజేపీ పెద్దలు ఆయనను తప్పించడానికి ఇష్టపడలేదు. చివరకు సుప్రీంకోర్టు అక్షింతలు వేశాక, అవిశ్వాస తీర్మానంలో బీరేన్? ఓటమి ఖాయమని తేలడంతో దించేయాల్సి వచ్చింది. ఎట్టకేలకు గత ఏడాది సెప్టెంబర్?లో ప్రధాని మణిపూర్? సందర్శించినా, అక్కడ ఏమీ జరగనట్టు, తానేమీ ఎరగనట్టుగా ప్రవర్తించి వచ్చేశారు. మణిపూర్?ను రాష్ట్రపతి పాలనలోకి తెచ్చి వచ్చేనెలకు ఏడాది అవుతోంది. అయినా, బాధిత కుటుంబాల వారికి అదే నిర్లక్ష్యం, నిర్లిప్తత, బాధ్యతారాహిత్యం ఎదురవుతున్నాయి. ఇప్పుడు కన్నుమూసిన యువతి కేసు సహా ఇలా జీరో ఎఫ్?ఐఆర్?లు నమోదు చేసినవేవీ ముందుకు కదల్లేదని, నిందితులను గుర్తించడం, పట్టుకోవడం జరగలేదని మీడియా విశ్లేషిస్తోంది. స్థానిక పోలీసు స్టేషన్లనుంచి సీబీఐ చేతుల్లోకి పోయిన కేసుల్లో ఈమెది కూడా ఒకటి. కేసులు తేల్చకుండా, మూయకుండా ఒక నిస్సిగ్గు నాటకం అలాగే కొనసాగుతోంది. ఇద్దరు యువతులను నగ్నంగా ఊరేగించిన ఘటన దేశాన్ని కుదిపేసింది కనుక, దానికి కారకులైనవారిలో కొందరిని మాత్రం అరెస్టుచేసి సీబీఐ కేసులు పెట్టింది. బిష్ణుపూర్ కొండల్లోనూ, మీతీ మిలిటెంట్ల చేతుల్లోనూ సామూహిక అత్యాచారానికి గురైన ఈ కుకీ యువతికి మరణానంతర న్యాయమైనా చేకూర్చమని కుకీ జో సంఘాలు చేస్తున్న డిమాండ్లు, ప్రార్థనలు ఫలిస్తే సంతోషం.

# నీటి వివాదాలకు సామరస్యమే పరిష్కారం



తెలుగు రాష్ట్రాలు విడిపోయి దశాబ్దం దాటినా నీటి వివాదం మాత్రం ఇంకా సమసిపోలేదు. కృష్ణా, గోదావరి జలాల పంపిణీ విషయంలో ఆంధ్రప్రదేశ్– తెలంగాణల మధ్య కొనసాగుతున్న వివాదం చూస్తే, 'ఇది నిజంగా పరిష్కారం కాని సమస్యేనా? అనే ప్రశ్న తలెత్తుతుంది. కృష్ణా నీటి వివాద పరిష్కారానికి చట్టాలున్నాయి, కమిషన్లున్నాయి. బచావత్ ట్రిబ్యునల్, బ్రిజేష్ కుమార్ ట్రిబ్యునల్ వంటి బోర్డులు, కేంద్ర జలశక్తి మంత్రిత్వ శాఖ... అన్నీ ఉన్నాయి. కానీ, నీటిని రాజకీయ అస్త్రంగా మార్చడంతోనే అసలు సమస్య మొదలవుతోంది. కృష్ణానది వార్షిక సగటు నీటి లభ్యత 2,578 టీఎంసీలు. బచావత్ ట్రిబ్యునల్ ప్రకారం.. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్?కు 811 టీఎంసీల నీటిని కేటాయించారు. 2014లో రాష్ట్ర విభజన అనంతరం ఆంధ్రప్రదేశ్‌కు 512 టీఎంసీలు (సుమారు 63శాతం), తెలంగాణకు 299 టీఎంసీల (సుమారు 37 శాతం) కేటాయింపులపై, అప్పటి ముఖ్యమంత్రులుగా ఉన్న చంద్రబాబు, కేసీఆర్ సమక్షంలో అపెక్స్ కౌన్సిల్ సమావేశంలో ఒప్పందం జరిగింది. ఇవి తాత్కాలిక ఏర్పాట్లు మాత్రమే, శాశ్వత కేటాయింపులు కావు. తెలంగాణకు 299 టీఎంసీలు చాలని అపెక్స్ కౌన్సిల్?లో సంతకం చేసిన కేసీఆర్, అధికారం దూరమయ్యాక నేడు జల రాజకీయం చేస్తున్నారు. ప్రజల్లో భావోద్వేగాలు, సెంటిమెంటును రగిలించి రాజకీయంగా లబ్ధిపొందాలన్న దురాశతోనే నీటి నిప్పును రాజేస్తున్నారు. చంద్రబాబును బూచిగా చూపుతున్నారు. బీఆర్?ఎస్ చేస్తున్న ప్రచారంతో తామెక్కడ రాజకీయంగా వెనుకబడిపోతామోననే భయంతో కాంగ్రెస్ పార్టీ కూడా బీఆర?స్?కు వంత పాడుతోంది. పాలమూరు--రంగారెడ్డి ఎత్తిపోతల పథకం పూర్తి కావాలంటే జూరాల నుంచి వరద నీటిని ఆ ప్రాజెక్టుకు తరలించాలి. అలా అయితే ఏపీ, తెలంగాణ మధ్య నీటి వివాదం ఉండదు. కానీ పాలమూరు--రంగారెడ్డి ఎత్తిపోతల పథకానికి శ్రీశైలం నుంచి నీటిని తీసుకుంటామనడంతోనే వివాదం మొదలైంది. తెలంగాణ కొత్త ప్రాజెక్టుల (కాళేశ్వరం, పాలమూరు--రంగారెడ్డి) ద్వారా ఎగువ ప్రాంతాల్లోనే ఎక్కువ నీటిని నిల్వ చేసుకుంటోంది. ఆంధ్రప్రదేశ్ దిగువన ఉండటంతో, సమయానికి నీరు రాకపోవడం ప్రధాన సమస్య. కృష్ణా డెల్టా రైతాంగంపై దీని ప్రభావం తీవ్రంగా పడుతోంది. గోదావరి నది సగటు నీటి లభ్యత 3,000 టీఎంసీలకు పైగా ఉంది. వాస్తవ వినియోగం కేవలం 1,500 టీఎంసీలకు లోపే. అంటే సగం కంటే ఎక్కువ నీరు సముద్రంలోకి వృథాగా పోతోంది. ఇక్కడే వివాద పరిష్కారానికి కీలక దారి ఉంది. గోదావరి నీటిని సమర్థవంతంగా వినియోగిస్తే కృష్ణాపై ఒత్తిడి తగ్గుతుంది. రాష్ట్రాల మధ్య వివాద తీవ్రత కూడా తగ్గే అవకాశం ఉంటుంది. 2019లో తెలుగు రాష్ట్రాల సీఎంలు జగన్, కేసీఆర్ ఇద్దరూ హైదరాబాద్?లోని ప్రగతి భవన్?లో సమావేశమై అలై బలై నిర్వహించారు. కృష్ణానదిలో నీటి లభ్యత తక్కువని, అందుకే గోదావరి నీటిని ఉపయోగించుకుని రాయలసీమ, తెలంగాణ ప్రాంతాల సాగునీటి సమస్యను పరిష్కరించు కోవాలని నిర్ణయించారు. తాము వేసిన ఈ అడుగు దేశానికే ఆదర్శంగా నిలుస్తుందంటూ ముఖ్యమంత్రులిద్దరూ సుద్దులు చెప్పారు! “నదీ జలాల వివాద పరిష్కారానికి ట్రిబ్యునళ్లకు వెళ్లడం, సుప్రీంకోర్టును ఆశ్రయించడం, కేంద్ర ప్రభుత్వం వద్దకు వెళ్లడం వల్ల ప్రయోజనం ఉండదు” అంటూ నాడు కేసీఆర్ జలకథలు చెప్పారు. అంతేకాదు, 'గోదావరి, కృష్ణా నదుల్లో కలిపి ఏటా దాదాపు 4 వేల టీఎంసీలు సముద్రం పాలవుతున్నాయి. ఈ నీళ్లతో రెండు రాష్ట్రాలను సస్యశ్యామలం చేయవచ్చు. వంశధార, నాగావళి, నదుల నీళ్లను కూడా బంగాళాఖాతం పాలు కాకుండా సమర్థంగా వినియోగిస్తే ఉత్తరాంధ్ర వాసుల నీటి కరువు కూడా తీరుతుంది' అంటూ కేసీఆర్? నమ్మబలికారు. నాడు ఆయన చెప్పిన ఆదర్శాలన్నీ ఏమయ్యాయి?! ప్రస్తుతం తెలంగాణలో బీఆర్ఎస్ నాయకులకు రాజకీయ మనుగడ లేదు. ప్రజల్లో సెంటిమెంట్?ను రగిలించడమే లక్ష్యంగా వారు జల రాజకీయం చేస్తున్నారు. సముద్రంలోకి వృథాగా పోతున్న జలాలనే నల్లమలకు తీసుకెళ్తుంటే తెలంగాణకు జరిగే నష్టం ఏమిటో అర్థం కావడం లేదు. తెలంగాణలో గోదావరిపై కాళేశ్వరం ప్రాజెక్ట్ కింద మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజ్?లు కట్టారు. మహారాష్ట్రలో పుట్టిన గోదావరి మొదట తెలంగాణలో, అనంతరం ఏపీలో ప్రవహిస్తూ అంతర్వేది మీదుగా సముద్రంలో కలుస్తుంది. ఏపీలో గోదావరిపై ధవళేశ్వరం మాత్రమే ప్రధాన ప్రాజెక్ట్?గా ఉంది. ప్రస్తుతం పోలవరం నిర్మాణంలో ఉన్నది. గోదావరి నీళ్లు తరలించడం ద్వారా పల్నాడు, రాయలసీమ, వెలిగొండ, ప్రకాశం ప్రాంతాల ప్రజల సాగునీటి కష్టాలు తీర్చాలని ఏపీ సీఎం చంద్రబాబు ప్రయత్నం చేస్తున్నారు. గోదావరి నుంచి 200 టీఎంసీలు నల్లమల ప్రాజెక్టుకు తరలించడం ద్వారా కృష్ణా నీటిపై ఒత్తిడి తగ్గుతుంది. ఆ నీటిని తెలంగాణకు వాడుకోవచ్చు. తెలుగు రాష్ట్రాల మధ్య నెలకొన్న జల వివాదాన్ని న్యాయపోరాటాల కంటే సామరస్య పూర్వకంగా పరిష్కరించుకోవడమే ఉత్తమమని తెలంగాణ, ఏపీలకు సుప్రీంకోర్టు సూచన చేయడం అభినందనీయం. రెండు రాష్ట్రాల సీఎంలు కూర్చుని మాట్లాడుకుంటే సమస్య పరిష్కారం అవుతుంది. నీటిని రాజకీయ అస్త్రంగా కాకుండా, అభివృద్ధి వనరుగా చూడాలి.

## నాడు దిశానిర్దేశనం... నేడు సమగ్రాభివృద్ధి



విజయవాడలో 1965లో జరిగిన భారతీయ జనసంఘ్ జాతీయ మహాసభ సాధారణ రాజకీయ సమావేశం కాదు. అది స్వాతంత్ర్యానంతరం భారతదేశానికి దిశా నిర్దేశనంతో పాటు ఏ మార్గంలో అభివృద్ధి జరగాలి అన్న ప్రశ్నలకు సమాధానంగా నిలిచిన ఒక ఆలోచన. పాశ్చాత్య దేశాల మాదిరిగా యాంత్రిక అభివృద్ధిని గుడ్డిగా అనుసరించాలా లేదా మన సంస్కృతిని, సమాజాన్ని కాపాడుకుంటూ ఆధునికతను స్వీకరించాలా ఈ సందిగ్ధంలో జనసంఘ్ స్పష్టంగా చూపిన బాట–– భారతీయత ఆధారంగా భారతదేశ అభివృద్ధి ఉండాలి అని. జనవరి 23 నుంచి 26 వరకూ జరిగిన నాటి ఈ భారతీయ జనసంఘ్ 12వ వార్షిక మహాసభ ఒక మైలురాయి. ఇక్కడే, ఆధునిక హిందూ జాతీయవాద ఆలోచనాస్రష్ట పండిత దీనదయాళ్ ఉపాధ్యాయ... పాశ్చాత్య భౌతికవాదం, మార్క్సిస్టు సిద్ధాంతాల దుష్ట ప్రభావాలను తిరస్కరిస్తూ, భారతీయ సనాతన జ్ఞాన సంప్రదాయంపై ఆధారితమైన ఏకాత్మ మానవత అనే సమగ్ర తత్వశాస్త్రాన్ని ప్రకటించారు. ఏకాత్మ మానవత అభివృద్ధిని ఆపేది కాదు. అభివృద్ధికి దిశ చూపించేది. అభివృద్ధి అంటే–– గ్రామం నుంచి రాజధాని వరకూ సమాన అవకాశాలు కల్పించడం; పేదరికం నిర్మూలనతో పాటు స్వాభిమానాన్ని నిర్మించడం; ఆర్థిక బలంతో పాటు సాంస్కృతిక ఆత్మవిశ్వాసం పెంపొందించడం. ఈ మహాసభకు 60 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా ప్రస్తుత బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు పీవీఎన్ మాధవ్ ఆధ్వర్యంలో అదే విజయవాడలోనే ఈ నెల 23, 24 తేదీలలో జరగనున్న సదస్సులో ఎనిమిది కాలాంశాలు 'నేటి కాలానికి ఏకాత్మ మానవ దర్శనం ఆవశ్యకత', 'రాజకీయ, సాంస్కృతిక దృష్టికోణం, భారతీయత––ప్రపంచ వ్యాప్తంగా దాని ప్రభావం', 'ఆర్థిక పరిపుష్టి–వికేంద్రీకరణ, సమగ్ర ఆలోచనా విధానం ద్వారా విశ్వదర్శనం–భారతీయ రక్షణ', 'ఏకాత్మ మానవ దర్శనం ద్వారా సుస్థిర అభివృద్ధి లక్ష్యాల సాధన', సమకాలీన అనువర్తనాలు–భవిష్యత్తు కార్యాచరణ లాంటి అనేక అంశాలను చర్చిస్తారు. 1965 మహాసభను ఒక సాధారణ సమావేశంగా చూడకూడదు; ఇది ఒక దార్శనిక పరివర్తన. ఈ మహాసభలో అధ్యక్షులుగా ఎన్నికైన దీనదయాళ్... జనసంఘ్ పార్టీ 'సూత్రాలు–– విధానాలు' ద్వారా ఏకాత్మ మానవతను ప్రధాన భావనగా స్థాపించారు. ఈ తత్వం భారతదేశాన్ని ఒక సజీవ సమష్టిగా భావిస్తూ, భౌతిక పురోగతిని ఆధ్యాత్మిక సంపూర్ణతతో ఏకీకృతం చేస్తుంది. ఈ సిద్ధాంతం బలవంతంగా భారతీయులపై రుద్దుతున్న పాశ్చాత్య భావజాలాల్ని, సిద్ధాంతాలను వ్యతిరేకిస్తూ, భారతీయ ధర్మ––సంస్కృతికి అనుగుణమైన విధానాలను దీనదయాళ్ జీ ప్రతిపాదించారు. ఇందులోని కీలకమైన సూత్రాలు... అంత్యోదయ– సమాజంలోని అంతిమ వ్యక్తి (చిట్టచివరి వ్యక్తి) ఉద్ధరణను ప్రధాన లక్ష్యంగా చేసుకోవడం. స్వదేశీ, స్వావలంబన–– విదేశీ ఆధారితను తగ్గించి, స్థానిక ఆవిష్కరణలు, వనరులను ఉపయోగించడం. వికేంద్రీకరణ–– కేంద్రీకృత శక్తి నుంచి గ్రామీణ, స్థానిక స్థాయిలకు అధికార వికేంద్రీకరణ. నైతిక ఆర్థికత–– లాభాపేక్షకు మించి, సామాజిక శ్రేయస్సును ప్రోత్సహించే ఆర్థిక వ్యవస్థ. ఈ మహాసభ నేపథ్యంలో దీనదయాళ్ జీ సాంస్కృతిక స్వాభి మానాన్ని, సమగ్రాభివృద్ధి ప్రణాళికలను బలపరచడం ద్వారా, జనసంఘ్‌ను ఒక రాజకీయ శక్తిగా ఎదిగేలా చేశారు. 1965లో జనసంఘ్ కలగన్న ఆలోచనలే 2014 నుంచి ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పాలనలో ప్రత్యక్ష రూపం దాల్చాయి. స్వదేశీ ఆర్థిక దృష్టి, ఆత్మనిర్భర్ భారత్, మౌలిక సదుపాయాల విప్లవం, జాతీయ భద్రతలో స్పష్టత, విదేశాంగ విధానంలో సమర్థత లాంటివి లోతుగా అమలు చేస్తూ, విశ్వశక్తిగా మన దేశం ఎదుగుతోంది. ఆత్మనిర్భర్ భారత్–– స్వదేశీ ఉత్పాదనను ప్రోత్సహిస్తూ, విదేశీ ఆధారితను తగ్గించడం. ఇది దీనదయాళ్ గారి స్వావలంబన సూత్రానికి సాక్ష్యం. ఉదాహరణకు మేకిన్ ఇండియా. అంత్యోదయ సాకారం–– పీఎం కిసాన్?, వీబీ జీరామ్?జీ చట్టాలు, ఆయుష్మాన్ భారత్ వంటి పథకాలు అణగారిన వర్గాల జీవితాల్ని మారుస్తున్నాయి. సాంస్కృతిక పునరుత్థానం–– ఆర్టికల్ 370 రద్దు, అయోధ్య రామమందిర నిర్మాణం, యోగా––ఆయుర్వేద ప్రపంచీకరణ లాంటివి ఏకాత్మ మానవతా ఆధ్యాత్మిక పునరుజ్జీవనాన్ని ప్రతిబింబిస్తాయి. డిజిటల్ వికేంద్రీకరణ–– డిజిటల్ ఇండియా, యూపీఐ వంటివి ప్రజల ఆర్థిక స్వావలంబనను పెంచుతున్నాయి. పర్యావరణ సమతుల్యత–– ఇంటర్నేషనల్ సోలార్ అలయన్స్, గ్రీన్ ఎనర్జీ వంటి కార్యక్రమాలు మానవ––ప్రకృతి సమన్వయాన్ని బలపరుస్తాయి. జాతీయ భద్రత–– స్వదేశీ రక్షణ పరికరాలు (తేజస్ ఫైటర్, బ్రహ్మోస్ మిస్సైల్స్), 5 ట్రిలియన్ డాలర్? ఆర్థిక లక్ష్యాలు సమగ్ర అభివృద్ధి ఫలితాలు. 2023 జీ––20 సమ్మిట్?లో 'ఒకే భూమి, ఒకే కుటుంబం, ఒకే భవిష్యత్తు' అనే థీమ్, వసుధైక కుటుంబకం ఆధునిక వ్యాఖ్యానం. ఈ ఆలోచన భారతదేశాన్ని విశ్వగురుగా స్థాపిస్తుంది. అయితే, ఈ విజయాలు సవాళ్లు లేకుండా రాలేదు. ఆధునిక కాలంలో విభజనవాద శక్తులు, గ్లోబల్ అనిశ్చితులు లాంటివి ఎదురైనా తట్టుకుని ముందుకు వెళుతున్నాం. ఈ నెలలో ఆంధ్రప్రదేశ్?లో జరగనున్న సదస్సు 1965 మహాసభను పునఃస్మరణ చేస్తూ 'దీనదయాళ్ జీ దృక్పథం ఎలా అభివృద్ధిని సమగ్రంగా రూపొందించింది, ఆధునిక భారతదేశం దానిని ఎలా సాకారం చేస్తోంది' అనే అంశాలపై లోతైన చర్చలు జరపనుంది. ఈ సదస్సు కేవలం గతాన్ని గుర్తు చేసుకోవడం కోసమే కాదు, భవిష్యత్తును రూపొందించుకోవడం కోసం కూడా. “మనం జీవితాన్ని సమగ్ర దృష్టితో చూడాలి” అని దీనదయాళ్ జీ అనేవారు. నేటి తరానికి ఏకాత్మ మానవతా దర్శనం చక్కటి మార్గదర్శకం చేస్తుందనడంలో సందేహం లేదు.